- పబ్లిక్ ఎగ్జామ్స్ బిల్లుకు పార్లమెంట్ ఆమోదం
- ఎగ్జామ్‌కు మధుమేహులు పండ్లు తెచ్చుకోవచ్చు
- 18 నుంచి భారత్‌లో ప్రపంచ సుందరి పోటీలు
- పాకిస్థాన్‌లో హంగ్!.. ఎవరికీ దక్కని మెజారిటీ
- భూముల రిజిస్ట్రేషన్ల బాధ్యతలు తహసీల్దార్లకే

..లోపలి పేజీల్లో



# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA




చెదురుతున్న అమెరికా కల!

పెరిగిన ట్యూషన్ ఫీజులు, ఉద్యోగాల కొరత

తక్కువ వేతనాలు.. హెచ్-1బీపై సందిగ్ధత

› 2


శనివారం SATURDAY 10.2.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 16+4 Pages: 16+4 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 246 ‖ వెల (Price) రూ.6.50 | మాఘ మాసం ప్రారంభం


శనివారం, సూర్యోదయం: 6-45, సూర్యాస్తమయం: 6-15. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు మాఘ మాసం శుక్ల పక్షం తిథి: పాడ్యమి రాత్రి 12-48 వరకు. నక్షత్రం: ధనిష్ఠ రాత్రి 8-34 వరకు. వర్జ్యం: రాత్రి 2-54 నుంచి తెల్లవారుజామున 4-18 వరకు. రాహుకాలం: ఉదయం 9-38 నుంచి ఉదయం 11-04 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 6-46 నుంచి ఉదయం 7-32 వరకు. అమృతకాలం: ఉదయం 11-25 నుంచి పగలు 12-50 వరకు.


PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


# ఓటుకు నోటు కేస్.. రేవంత్‌కు సుప్రీం నోటీస్



- నిందితుడే ఇప్పుడు ముఖ్యమంత్రి, హోంమంత్రి కూడా
- తనకు అనుకూలమైన అధికారులను నియమించుకోవచ్చు
- గతంలోనే పోలీస్ అధికారులను తీవ్రంగా బెదిరించారు
- తనపై 88 క్రిమినల్ కేసులున్నాయని ఆయనే ప్రకటించారు
- అందువల్ల కేసును భోపాల్ కోర్టుకు బదిలీ చేయండి
- సర్వోన్నత న్యాయస్థానంలో బీఆర్ఎస్ నేతల పిటిషన్
- 4 వారాల్లో కౌంటర్ వేయాలని ధర్మాసనం ఆదేశం

**తెలంగాణలో నిష్పక్షపాత విచారణ జరిగే అవకాశం ఇక లేదు: పిటిషనర్లు**

ఢిల్లీ, ఫిబ్రవరి 9 (నమస్తే తెలంగాణ): ఓటుకు నోటు కేసులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సుప్రీంకోర్టు నోటీసులు జారీచేసింది. నిందితుడు ప్రస్తుతం సీఎంగా శక్తిమంతమైన పదవిలో ఉన్నందున విచారణను ప్రభావితం చేసే ప్రమాదం ఉన్నదని, అందువల్ల ఈ కేసు విచారణను మధ్యప్రదేశ్‌కు బదిలీచేయాలంటూ బీఆర్ఎస్ నేతలు జగదీశ్‌రెడ్డి, సత్యవతి రాథోడ్, కల్వకుంట్ల సంజయ్, మహమూద్ అలీ దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ సందీప్ మెహతాతో కూడిన ధర్మాసనం శుక్రవారం విచారించింది. 'నిందితుడిపై ఇప్పటికే 88 క్రిమినల్ కేసులున్నాయి. గతంలో ఆయన పోలీసులను తీవ్రంగా బెదిరించారు. ఆయనే ఇప్పుడు సీఎంగా ఉన్నారు. సీఎం చేతిలోనే హోంశాఖ కూడా ఉండటంతో తెలంగాణలో కేసు విచారణ సక్రమంగా జరిగే అవకాశం లేదు. కేసు విచారణలో భాగమైన ఏసీబీ, ఫోరెన్సిక్, ఫింగర్ ప్రింట్ వంటి అన్ని విభాగాలు నిందితుడి అధికార పరిధిలోనే › 6వ పేజీలో

**• ఏపీ, కర్ణాటక వద్దు.. భోపాల్‌కు బదిలీచేయండి**

*ఓటుకు నోటు కేసును ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడుకు బదిలీ చేయొద్దని పిటిషనర్లు కోరారు. 'రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే కర్ణాటకలో ఉన్నది. అక్కడి డిప్యూటీ సీఎంతో నిందితుడికి సన్నిహిత సంబంధాలున్నాయి. తమిళనాడు ప్రభుత్వానికి కూడా కాంగ్రెస్ మద్దతు ఉన్నది. ఏపీలో ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడికి ఈ కేసుతో ప్రత్యక్ష సంబంధం ఉన్నది. అందువల్ల ఆయా రాష్ట్రాల్లో ఈ కేసు విచారణ నిష్పక్షపాతంగా జరిగే అవకాశాలు లేవు. అందుకే కేసును మధ్యప్రదేశ్‌లోని భోపాల్ కోర్టుకు బదిలీ చేయండి' అని పిటిషనర్లు కోరారు.*

# కేసీఆర్ గుర్తులన్నీ.. చెరిపేస్తా!

## గత ఆనవాళ్లు ఏ ఒక్కటీ లేకుండా చేస్తా

## కనిపించకుండా చేసే జిమ్మేదారి నాది: రేవంత్



- ప్రజల ఆకాంక్షల మేరకే చిహ్నాల్లో మార్పు
- ఒకటో తేదీనే జీతాలు, పెన్షన్లు వేస్తున్నాం
- ఫ్రీ బస్‌తో పెరిగిన దేవాలయాల ఆదాయం
- జస్ట్ లైక్ దట్.. ఉద్యోగాలు అట్ల భర్తీ చేయలేం
- విభజన చట్టంలోనే ప్రాజెక్టుల అప్పగింత
- కృష్ణా ప్రాజెక్టులపై కలిసి కొట్లాడుదాం
- ప్రాజెక్టులపై 12న చర్చ.. 13న కాళేశ్వరానికి..
- రండి మన రాష్ట్రాన్ని పునర్నిర్మించుకుందాం
- గవర్నర్ ప్రసంగంపై చర్చలో సీఎం రేవంత్

హైదరాబాద్, ఫిబ్రవరి 9 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో గత ఆనవాళ్లన్నింటినీ సమూలంగా మార్చేస్తానని, ఏ ఒక్క ఆనవాలు లేకుండా చేసే జిమ్మేదారీ తనదని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చకు సీఎం సమాధానమిచ్చారు. 'గతంలో జరిగినట్టు ఇప్పుడు జరగదు. గత ఆనవాళ్లన్నింటినీ సమూలంగా మార్చేసే బాధ్యత మాది. ఏం చింతించకండి.. మీ (బీఆర్ఎస్) ఒక్క ఆనవాలు కూడా కనిపించదు. మీ ఏ ఒక్క ఆనవాలు లేకుండా చేసే జిమ్మేదారీ నాది' అని అన్నారు. ప్రతిపక్ష నేత కేసీఆర్ సభకు రావాలని, ప్రభుత్వానికి సూచనలు, సలహాలు ఇవ్వాలని కోరారు. సభలో ప్రతిపక్ష నేత కుర్చీ ఖాళీగా ఉండటం సభా గౌరవానికి మంచిదికాదని, భవిష్యత్తులోనైనా సభకు వస్తారని ఆశిస్తున్నానని చెప్పారు. తనను ఏ పార్టీ ఎమ్మెల్యే అయినా కలిసి సమస్యలు చెప్పవచ్చని తెలిపారు. 'రండి మన రాష్ట్రాన్ని పునర్నిర్మించుకుందాం' అని ఎమ్మెల్యేలకు పిలుపునిచ్చారు.

**చిహ్నాలు, తెలంగాణ తల్లి విగ్రహం మార్పు**

ప్రజల ఆకాంక్షల మేరకు, ప్రజా పాలనలో భాగంగానే తెలంగాణ చిహ్నాల్లో మార్పు తెస్తున్నట్టు సీఎం తెలిపారు. తెలంగాణను టీఎస్‌గా కాకుండా టీజీగా ఉండాలని ప్రజలు కోరుకున్నారని, అందుకే టీఎస్‌ను టీజీగా మార్చుతున్నామని చెప్పారు. 'తెలంగాణ తల్లి రూపం తెలంగాణ వనితలకు ప్రతిరూపంగా లేదు. తెలంగాణ ఆడబిడ్డలు వజ్ర వైడూర్యాలు, కిరీటాలు పెట్టుకోలేదు. అందుకే తెలంగాణ వీరవనితల దర్పం, శ్రమకు ప్రతీకగా ఉండేలా తెలంగాణ తల్లి విగ్రహ రూపాన్ని మార్చుతున్నం. తెలంగాణ చిహ్నంలో చార్మినార్, కాకతీయ గుర్తులున్నాయి. అవి రాచరిక పోకడలను ప్రదర్శిస్తున్నాయి. వెట్టి చాకిరి, రాచరికపు ఆనవాళ్లు లేకుండా చిహ్నాన్ని రూపొందిస్తున్నాం. చిహ్నాల మార్పు అంశంలో మా ప్రభుత్వ ఆలోచన తప్పైతే చెప్పండి' అని › 6వ పేజీలో




రెండునెలలుగా వేతనాలు రాకపోవడంతో ఆశా కార్యకర్తలు ఆందోళనబాట పట్టారు. రాష్ట్రవ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు చేపట్టారు. రాష్ట్రప్రభుత్వం తక్షణమే తమకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం నిర్మల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆశా కార్యకర్తలు ధర్నాకు దిగారు.

# హరీశ్ సవాల్.. రేవంత్ ఢమాల్

**కాంగ్రెస్ అబద్ధాలు**

**బీఆర్ఎస్ కౌంటర్లు**

**నోరు మెదపలేని సీఎం**



*జనవరి 17న జరిగిన కృష్ణాబోర్డు సమావేశంలో నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టులను నెల రోజుల్లో అప్పగిస్తామని ఒప్పుకొని రాష్ట్రప్రభుత్వం సంతకాలు చేసి వచ్చింది. బోర్డు నిర్వహణకు ఏపీ, తెలంగాణ రెండు రాష్ట్రాలు సిబ్బందిని కేటాయించాలని.. వారి జీతభత్యాలను ఆయా రాష్ట్రాలే భరించాలని మినిట్స్‌లో స్పష్టంగా ఉన్నది. ఒకవేళ ప్రాజెక్టుల అప్పగింతకు రాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకోకపోతే.. సిబ్బంది డిప్యూటేషన్లు, జీతాల ప్రస్తావన ఎందుకు వస్తుంది?*

*– అసెంబ్లీలో హరీశ్*

- అసెంబ్లీలో అధికార పార్టీ పచ్చి అబద్ధాలు
- వాస్తవాలు వివరించి ప్రశ్నించిన హరీశ్‌రావు
- మీపై నమ్మకం లేనిది మీ పార్టీ అధిష్ఠానానికే
- ఫిబ్రవరి పింఛన్ సరే.. మరి జనవరిది ఏమైంది?
- రైతుబంధు 2-3 వందల కోట్ల వద్దే ఆగిందేం?
- ఉద్యమకారులపైకి తుపాకీతో పోయినోళ్లు మీరు
- అమరులకు ఎన్నడైనా అంజలి ఘటించారా?
- ఎస్ఎల్బీసీ టన్నెల్ 11 కిలోమీటర్లు తవ్వినం
- షరతులకు నో.. అందుకే బోర్డుకు నిధులియ్యలె
- ప్రాజెక్టుల అప్పగింతపై మినిట్స్ తప్పంటారా?
- 2 నెలలైనా సాగర్‌ను స్వాధీనం చేసుకోలేదేం?
- సీఎం రేవంత్‌రెడ్డి వ్యవహార శైలిపై చురకలు

హైదరాబాద్, ఫిబ్రవరి 9 (నమస్తే తెలంగాణ): అసెంబ్లీ సమావేశాల్లో శుక్రవారం సాయంత్రం ఆసక్తికర పరిణామం చోటుచేసుకున్నది. సీఎం రేవంత్‌రెడ్డి, మాజీ మంత్రి హరీశ్‌రావు మధ్య జరిగిన సంవాదం ఆసక్తికరంగా మారింది. హరీశ్‌రావు అడిగిన అనేక ప్రశ్నలకు సీఎం రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పలేకపోయారు. తాము అధికార పక్షంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా తెలంగాణ ప్రజల పక్షాన ఉండి పోరాడుతామని హరీశ్‌రావు స్పష్టంచేశారు. 'వ్యంగ్యం తగ్గించుకోండి.. వ్యవహారంపై దృష్టి పెట్టండి' అని సీఎంకు సూచించారు. వ్యంగ్యం ఎక్కువైందని, వ్యవహారం తగ్గిందని చురకలంటించారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు కేంద్రం భారతరత్న పురస్కారం ఇవ్వడం అందరికీ గర్వకారణమని పేర్కొన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే పీవీకి భారతరత్న ఇవ్వాలని శాసనసభలో ఏకగ్రీవ తీర్మానం చేశామని గుర్తుచేశారు. ఇప్పుడు పురస్కారం ప్రకటించిన నేపథ్యంలో శాసనసభలో కేంద్రానికి ధన్యవాదాలు తెలుపుతూ ఏకగ్రీవ › 6వ పేజీలో



**నేడు అసెంబ్లీ ముందుకు బడ్జెట్**

ప్రవేశపెట్టనున్న మంత్రి భట్టివిక్రమార్క

కేంద్ర గ్రాంట్లను తగ్గించే అవకాశం › 8

**ఆటోల్లో అసెంబ్లీకి బీఆర్ఎస్ సభ్యులు**

ఆటో కార్మికుల ఆందోళనకు సంఘీభావంగా..

లోపలికి వెళ్లకుండా అడ్డుకున్న పోలీసులు › 6




# ఫిరాయింపు నేతలు ప్రజాతీర్పు కోరాల్సిందే

**ఓటర్ల అభీష్టానికి విరుద్ధంగా వ్యవహరించరాదు**

**తన పార్టీకి వ్యతిరేకంగా వైఖరిని మార్చుకోరాదు**

**సంచలన తీర్పు వెలువరించిన కేరళ హైకోర్టు**

కొచ్చి, ఫిబ్రవరి 9: పార్టీ ఫిరాయింపుదార్లకు అడ్డుకట్ట వేస్తూ కేరళ హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఓ పార్టీ నుంచి ఎన్నికై మరో పార్టీలోకి ఫిరాయించేవారు మళ్లీ ప్రజాతీర్పును కోరాల్సిందేనని స్పష్టం చేసింది. ప్రజలెన్నుకున్న ప్రజాప్రతినిధులు ఓటర్ల అభీష్టానికి వ్యతిరేకంగా వ్యవహరించకూడదని పేర్కొంది. ఓ రాజకీయ పార్టీ లేదా రాజకీయ కూటమి నుండి ఎన్నికైన అభ్యర్థి ఆ పార్టీ లేదా కూటమికి వ్యతిరేకంగా తన వైఖరిని మార్చుకోకూడదని స్పష్టం చేసింది. తన పార్టీకి విరుద్ధంగా వ్యవహరించాలనుకుంటే ఆ అభ్యర్థి మరోసారి ప్రజాతీర్పును కోరాల్సిందేనని తేల్చి చెప్పింది. ఇడుక్కి జిల్లాలోని ఆదిమాలి గ్రామ పంచాయతీకి చెందిన పార్టీ › 2వ పేజీలో



# రేవంత్ క్షమాపణ చెప్పాల్సిందే

గౌరవ సభను ఇరానీకేఫ్‌తో సీఎం రేవంత్ పోల్చడంపై శాసనమండలిలో దుమారం

బీఆర్ఎస్ సభ్యుల ఆందోళనతో అట్టుడికిన సభ.. ఐదుసార్లు వాయిదా › 6

మంత్రుల సమాధానానికి ససేమిరా.. చర్చ లేకుండానే గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు



# 30 మోసాలు.. 60 అబద్ధాలు

- చట్టసభల్లో అసత్యాలు చెప్పడం తీవ్ర నేరం
- మార్పు అంటే నంబర్ ప్లేట్లు మార్చడమా?
- ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావాలి
- ఆటో రుణమాఫీ పథకం ప్రవేశపెట్టాలి
- ఆరు గ్యారెంటీలకు ఎంత కేటాయిస్తారు?
- తెలంగాణ ఇయ్యలె.. కొట్లాడి తెచ్చుకున్నం
- ప్రగతిభవన్ గతంలోనూ ప్రజాభవనే..
- గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా › 7

# గ్రూప్ -4 ఫలితాలు విడుదల

**220.458 మార్కులతో ఆసిఫాబాద్ జిల్లా వాసి టాపర్**

**టీఎస్‌పీఎస్సీ వెబ్ సైట్‌లో ర్యాంకుల జాబితా**

**త్వరలోనే సర్టిఫికెట్ల వెరిఫికేషన్ షెడ్యూల్**

హైదరాబాద్, ఫిబ్రవరి 9 (నమస్తే తెలంగాణ) : గ్రూప్ -4 ఫలితాలను టీఎస్‌పీఎస్సీ శుక్రవారం విడుదల చేసింది. 300 మార్కులకు 220.458 మార్కులతో కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా వాసి టాపర్‌గా నిలిచాడు. టాప్ -10లో 9 మంది పురుషులు నిలువగా, ఒకే ఒక్క మహిళా అభ్యర్థి టాప్-10లో చోటు సంపాదించారు. మొత్తం 7,26,837 మంది అభ్యర్థుల మెరిట్ జాబితాను టీఎస్‌పీఎస్సీ తన అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరిచింది. గత కేసీఆర్ ప్రభుత్వం 8,180 గ్రూప్ -4 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. 2023 జూలై 1న గ్రూప్ -4 పరీక్ష నిర్వహించారు. 9.51 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా, 7.26 లక్షల మంది ఈ పరీక్షకు హాజరయ్యారు. అభ్యర్థులు టీఎస్‌పీఎస్సీ వెబ్‌సైట్‌లో ర్యాంకులు చూసుకోవవచ్చని అధికారులు సూచించారు. ఈ ఫలితాల్లో హైదరాబాద్ జిల్లాకు చెందిన ఓ అభ్యర్థి 300 మార్కులకు ఒకే ఒక్క మార్కును (1.020) సాధించి, › 8వ పేజీలో